వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం



# రేవూరి ప్రకాశ్ రెడ్డి తొలి రోజు ఎన్నికల ప్రచార యాత్ర గ్రాండ్ సక్సెస్

**అపూర్వ స్వాగతం పలికిన కార్యకర్తలు, నాయకులు, ప్రజలు**

**ఒక్కటై సాగుదాం- కేసీఆర్ సర్కారును గద్దె దింపుదాం**



పరకాల (వాయిస్ టుడే) రేవూరికి అండగా ప్రచారంలో పాల్గొన్న ఇనుగాల వెంకటరామిరెడ్డి, దొమ్మాటి సాంబయ్య, గన్నోజు శ్రీనివాస చారి భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు జననేతకు అడుగడుగునా అపూర్వ స్వాగతం యువకుల కేరింతలు మహిళల మంగళ హారతుల పలకరింపులు మిన్నంటిన జై కాంగ్రెస్, జయహో రేవూరి నినాదాలు మచ్చలేని మనిషిని చూసేందుకు, కలిసేందుకు ఆసక్తి చూపిన జనం బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్న తీరు ఇవీ పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి తొలి రోజు పాదయాత్రలో కనిపించిన దృశ్యాలు. పెద్ద ఎత్తున కార్యకర్తలు నాయకులు ప్రజలు వెన్నంటి రాగా కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన తర్వాత కటాక్షపూర్ నుంచి ప్రచార యాత్రకు శ్రీకారం చుట్టారు. హౌస్ బుజుర్గ్ లో పర్యటించి ప్రజలనుద్దేశించి రేవూరి మాట్లాడారు. కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాటిచ్చారు. మాయమాటలతో మోసం చేసే నైజం కాదని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తిత్వం తనదన్నారు. పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత వహిస్తానని చెప్పారు. మాయమాటల కెసిఆర్ పాలనలో బంగారు తెలంగాణ బూడిద తెలంగాణగా మారిందని మండిపడ్డారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం వంటి హామీలు నెరవేర్చలేదని అన్నారు. కందికొండ, నీరుకుళ్ల పెంచికలపేటలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇంట్లో ఒకరికి రూ.2 వేల పించను ఇచ్చి ఎంతో చేశామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ సర్కార్ ఒరగబెట్టింది ఏమీ లేదని, పేదల కోసం ఆనాడు రూ.50 పింఛనుతో ప్రారంభించిన ఘనత ఇందిరా గాంధీదే అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ప్రచార తొలి రోజు యాత్రలో రేవూరికి అండగా పరకాల కాంగ్రెస్ నేత ఇనుగాల వెంకటరామిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, పూర్వ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గన్నోజు శ్రీనివాస చారి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఏ ఊరు వంటి మంచి నేతను ఎన్నుకోవడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని అన్నారు. భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. విజయానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు.



## పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 3 :రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన కనీస వసతులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో గల 547 పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి, కనీస వసతులపై నివేదిక సమర్పించడం జరిగిందని, అందులో 198 పోలింగ్ కేంద్రాల్లో కొన్ని వసతులు సక్రమంగా లేవని పేర్కొనడం జరిగిందని తెలిపారు. 198 పోలింగ్ కేంద్రాల్లో 157 పోలింగ్ కేంద్రాల వసతులను మెరుగుపరచడం జరిగిందని అధికారులు జిల్లా ఎన్నికల అధికారికి వివరించారు. మిగతా 41 పోలింగ్ కేంద్రాల్లో వసతులను సాధ్యమైనంత త్వరగా మెరుగుపరచాలని, సంబంధిత సెక్టోరియల్ అధికారులు మరోసారి అన్ని పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో సందర్శించి, సోమవారం లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. పోలింగ్ రోజు ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ సదుపాయం, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంపు సదుపాయం ఉండేలా చూడాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, మున్సిపల్ కమీషనర్లు అన్వేష్, మీర్జా ఫసత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో ప్రచారం

**టీషర్ట్‌తో ప్రచారానికి కమలాకర్ కృషి అభినందనీయం..**

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ ప్రశంస.**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 3 :కొత్త మ్యానిఫెస్టో తో కూడిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను టీ షర్టపై ముద్రించి ప్రజలకు తీసుకెళ్తున్న కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్ కృషి అభినందనీయమని వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం వేములవాడలో కమలాకర్ రెడ్డి తన సొంత ఖర్చులతో ముద్రించిన 500 టీషర్ట్స్ ను వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఇలాంటి ఆలోచనలతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లేలా చొరవ చూపిన కమలాకర్ కు అభినందనలు తెలిపారు యువతకు టీ షర్టు అందిస్తు వారిని ప్రచారంలోకి దింపితే ప్రజలకు మరింత చేరువవుతామని సందర్భంగా వినోద్ కుమార్ అన్నారు. ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందాయని కేసీఆర్ పథకం అందని ఇల్లు లేదని అన్నారు.



## ఎంపీ వద్దిరాజు తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదింది సింగరేణి

కొత్తగూడెం: ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమానికి ఊపిరులూదింది సింగరేణి అని,ఇది తెలంగాణకు ఆయువుపట్టు వంటిదని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అందుకే సింగరేణి సంస్థ, ఇందులోని కార్మికులు అంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక గౌరవాభిమానాలు ఉన్నాయన్నారు. దీనిని ప్రైవేటుపరం చేయాలనే కేంద్ర ప్రభుత్వం కుట్రల్ని కార్మికుల సంపూర్ణ తోడ్పాటుతో బీఆర్ఎస్, కేసీఆర్ అడ్డుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. కొత్తగూడెంలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక కార్పోరేట్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ వద్దిరాజు స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ,కార్మిక సంఘం ప్రముఖ నాయకుడు వెంకట్రావులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, తీవ్ర నష్టాలలో కొట్టుమిట్టాడుతున్న ఈ సంస్థను లాభాల బాటలోకి తెచ్చి కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమానికి చిత్తశుద్ధితో పాటుపడుతున్న కేసీఆర్ కు కొండంత అండగా నిలవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి చేశారు. ఈనెల ఐదవ తేదీన జరిగే బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభ"కు కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.ం

## ఎంపీ వద్దిరాజు మున్నూరుకాపులకు కేసీఆర్ సముచిత గౌరవమిచ్చారు



కొత్తగూడెం: మున్నూరుకాపులకు ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత ప్రాధాన్యతనిచ్చి గౌరవించారని, అలాగే ముందుకు సాగుతున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. కొత్తగూడెంలో శుక్రవారం సాయంత్రం ఆయన మున్నూరుకాపు సంఘం జిల్లా కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావుల నేతృత్వంలో జిల్లా ప్రముఖులు ముత్యాల హనుమంతరావు, సత్యనారాయణ తదితరులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఎంపీ మాట్లాడుతూ, ఎటువంటి భేషజాలకు పోకుండా ఐకమత్యంతో, ఓపికతో ముందుకు సాగుతూ అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో సంఘం భవన నిర్మాణానికి గతంలో గ్రానైట్ అందించానని,ఇంకా కూడా కావాలంటే పంపిస్తానని, ఆర్థికంగా కూడా సాయపడతానని హామీనిచ్చారు. ఈ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు,రాష్ట్రంలో కేసీఆర్ కి హృదయపూర్వక మద్దతునివ్వాల్సిందిగా ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు,దేవయ్య, నాగేశ్వరరావులను సంఘం నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రముఖులు బత్తినీడి ఆది విష్ణుమూర్తి,గుండ్లపల్లి శేషగిరిరావు,బాపట్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చులు కచ్చితంగా నమోదు చేయాలి

**రాజన్న సిరిసిల్ల ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండసామి (మనిగండ సామి )**

**నోడల్ అధికారులు, సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీం సభ్యులతో సమావేశం**

**ఎన్నికల వ్యయాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులైన లిమొబైల్ నెంబర్ 8977124147 కు తెలియజేయాలి**



వాయిస్ ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 3:రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ప్రచార ఖర్చుల వివరాలను పరిశీలన బృందాలు కచ్చితంగా నమోదు చేయాలని రాజన్న సిరిసిల్ల ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండసామి అన్నారు. శుక్రవారం ఉదయం సిరిసిల్ల పట్టణంలోని పంచాయితీ రాజ్ గెస్ట్ హౌస్ లో జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి, ప్రత్యేక అధికారి, మీడియా , ఎక్సైజ్, ఆదాయపన్ను నోడల్ అధికారులు,సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీం సభ్యులతో ఆయన సమావేశ మయ్యారు. సిరిసిల్ల, వేములవాడ శాసనసభ నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీమ్, వీఎస్టీ, వీవీటీలు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్‌షోలు అన్నింటినీ వీడియో సర్వేయిలెన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియోను పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులకు అందించాలన్నారు. అకౌంటింగ్ టీం సభ్యుల వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించా లన్నారు. ర్యాలీలు, సమావేశాలు ద్వారా నిర్వ హించిన పార్టీ ప్రచార ఖర్చులను నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించినప్పుడు ప్రింటర్ మరియు ప్రచురణకర్తలు ఎన్నికల ప్రజా ప్రాతినిథ్య చట్టం 1951 ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్, వాణిజ్య పన్నుల శాఖ వ్యయ పరిశీలన శాఖలు ఎన్నికల వ్యయం నమోదులో సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఎన్నికల వ్యయాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులైన తనకు తెలియజేయండి. ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండసామి జిల్లాలో ఎన్నికల వ్యయాలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులైన తన మొబైల్ నెంబర్ 8977124147 కు తెలియజేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండసామి తెలిపారు.

సిరిసిల్ల పట్టణంలోని పంచాయితీ రాజ్ గెస్ట్ హౌస్ కు వచ్చి తనను కలిసి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి రామ కృష్ణ, ప్రత్యేక అధికారిని స్వప్న , మీడియా నోడల్ అధికారి మామిండ్ల దశరథం, ఎక్సైజ్ జిల్లా నోడల్ అధికారి పంచాక్షరి, ఆదాయపన్ను నోడల్ అధికారి లాలూన్, ఎల్ డి ఎం మల్లిఖార్జున్ రావు, సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయ పరిశీలకులకు ఘన స్వాగతం



కరీంనగర్ నవంబర్ 03(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఈనెల 3 నుంచి 10వ తేదీ వరకు జరగనున్న నామినేషన్ల ప్రక్రియను పరిశీలించేందుకు జిల్లాకు చెందిన నాలుగు నియోజక వర్గాలకు కేటాయించిన ఎన్నికల వ్యయ పరిశీలకులకు ఆర్ అండ్ బీ సర్క్యూట్ గెస్ట్ హౌజ్ కు చేరుకోగా జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పమేలా సత్పతి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చొప్పదండి, కరీంనగర్ నియోజక వర్గాలకు చెందిన ఎన్నికల వ్యయ పరిశీలకులు శివ్ కుమార్, మానకొండూర్, చొప్పదండి నియోజక వర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు చిట్టే యోగేష్ సుగ్గియో లకు కలెక్టర్ జిల్లాలోని నియోజకవర్గాల, మండలాలు, పోలింగ్ కేంద్రాలు, తదితర వివరాలను వివరించారు.

## ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



చిగురుమామిడి (వాయిస్ టుడే): శుక్రవారం రోజున టి -సెర్ప్ ఆధ్వర్యంలో చిగురుమామిడి, ఇందుర్తి, బొమ్మనపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. చిగురుమామిడిలో తహసీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపిడిఓ మామిడాల నర్సయ్య , ఎఒ రంజిత్ రెడ్డి, ఏపీఎం మట్టెల సంపత్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోల హరిణి ప్రారంభించడం జరిగింది. ఇందుర్తిలో విఓ అధ్యక్షురాలు బందెల మల్లవ్వ ,బొమ్మనపల్లి లో విఓ అధ్యక్షురాలు కాంపెల్లి అరుణ ప్రారంభించారు .తహసిల్దార్ మాట్లాడుతూ ధాన్యం ఆరబెట్టి తాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వ మద్దతు ధర A గ్రేడ్ క్వి రూ 2203లు కామన్ గ్రేడ్లు రూ. 2183 పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోళు ప్రక్రియలో దళారులకు తావివ్వకుండా ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసీలు సత్యనారాయణ ,వెంకటేశ్వర్లు ,వెంకట మల్లయ్య, చిగురుమామిడి విఓ అధ్యక్షురాలు పోలోజు చైతన్య, ఆయా గ్రామాల వివోఏలు, కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో డైనమిక్ తనిఖీలు

**గడిచిన 24 గంటల్లో 2,33,000/- నగదు సీజ్.**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా నవంబర్ 3:రాజన్న సిరిసిల్ల జిల్లా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాకబంధిలో బాగంగా వాహన తనిఖీల్లో పాల్గొన్నా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి మద్యం, నగదు,మాధకద్రవ్యలు, ప్రలోబపరిచే వస్తువులు సరఫరా కాకుండా జిలా సరిహద్దుల్లో ,పట్టణాల్లో, మండల కేంద్రాల్లో డైనమిక్ తనిఖీలు, నకబంది ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. గడిచిన 24 గంటల్లో జిల్లాలో 2,33,000/- నగదు స్వాధీనం చేసుకోని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అన్నారు.సీజ్ చేసిన నగదుకు సంబంధించి సరైన ధ్రువ పత్రలు చూపించగా గ్రీవెన్స్ కమిటీకి రెండు రోజుల్లో రిలీస్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు విజ్ఞప్తి ఐబై వెలకంటే ఎక్కువ నగదు తీసుకవేళ్ళేవారు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు.

అనంతరం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ని పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, స్ట్రాంగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు..ఎస్పీ వెంట సి.ఐ ఉపేందర్, ఎస్.ఐ లు , బిఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు.



## తెలుగుదేశం నుండి కాంగ్రెస్‌లో చేరిన టీడీపీ నాయకులు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అది శ్రీనివాస్**

వేములవాడ, నవంబర్ 3 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణంలో తెలుగుదేశం వేములవాడ ఇంచార్జి పులి రాంబాబు,రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉపేందర్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు ముప్పిడి శ్రీధర్,రాష్ట్ర యువత నాయకుడు వలి మహ్మద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కిషన్,ప్రవీణ్ గౌడ్,రమేష్,200 మంది కార్యకర్తలతో శుక్రవారం రోజున వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో గత 30 ఏండ్లుగా వివిధ హెూదాల్లో పని చేసి నేడు వేములవాడ ఎమ్మెల్యే గా అది శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు..వేములవాడ గడ్డపై అగ్రకులాలు ఆధిపత్యం చెలాయిస్తున్నారు..ఒక బీసీ బిడ్డా వేములవాడ నియోజకవర్గంలో ఎదగడం ఓర్వలేక దాడులకు దిగుతున్నారని కానీ ఎవరూ ఎన్ని కుట్రలు చేసిన వేములవాడ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. యువత కాంగ్రెస్ పార్టీ గెలుపుకై పాటు పడాలని,కాంగ్రెస్ పార్టీతోనే యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తాయని,మార్పు యువతతోనే మన వేములవాడ నియజక వర్గం నుండే మొదలు కావాలని యువతకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ సమస్యలు తెలిసిన వ్యక్తిగామీ ముందుకు వస్తున్నారని వేములవాడ ఎమ్మెల్యేగా గెలిపిద్దాం అన్నారు.

## ప్రారంభమైన టి,ఎస్,సి,ఎస్,సి,ఎల్, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



కొత్తపల్లి బద్దిపల్లి నవంబర్ 03(వాయిస్ టుడే): శుక్రవారం రోజున ,ది కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సోసైటీ లీ,వారి ఆధ్వర్యంలో టి,ఎస్,సి,ఎస్,సి,ఎల్ ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన, అగ్రికల్చర్ ఏ ఈ ఓ రంజిత్ కుమార్, ఏ ఓ లలిత కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ నర్సింగా రావు అమాలి సాయి కుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో, ఏ ఈ ఓ, ఏఓ మాట్లాడుతూ ధాన్యం ఆరబెట్టి తాలు లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వ మద్దతు ధర A గ్రేడ్ క్వి రూ 2203లు కామన్ గ్రేడ్లు రూ. 2183 పొందాలని సూచించారు. ధాన్యం కొనుగోళు ప్రక్రియలో దళారులకు తావివ్వకుండా ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో రైతులు, మిట్ట లక్ష్మయ్య, ఉప్పు కనకయ్య,రాచమల్ల నర్సయ్య, రాచమల్ల రాజబాబు, ముదాం రాజేశం, ఉప్పు కనకయ్య, ఉప్పు చంద్రయ్య, మెంగని లక్ష్మయ్య మరియు హమాలీలు పాల్గొన్నారు.